అంబేద్కర్ గురుకులంకు పూర్వ విద్యార్థులు ఫ్యాన్లు వితరణ

విశాలాంధ్ర - సబ్బవరం : మండల కేంద్రంలోని స్థానిక డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పాఠశాలకు దేవరాపల్లి పూర్వ విద్యార్థులు 10 సీలింగ్ ఫ్యాన్లు లను ప్రిన్సిపాల్ ఎన్. రామక్రిష్ణకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వవిద్యార్థులు మాట్లాడుతూ విద్యార్థులను బాగా చదువుకొని ఉన్నత స్థానాల్లో ఉండాలని, మీ తల్లి తండ్రులకు, మీ స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను దీవించినారు. అనంతరం ప్రిన్సిపాల్ రామకృష్ణ పూర్వ విద్యార్థులు ఆర్. త్రినాథ్, ఎన్.శ్రీను, సిహెచ్ నాయుడు, అనిల్, కోటేశ్వరరావు ను దీనికి కృషి చేసిన ఉపాధ్యాయుడు టి.రాంబాబు కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు చిరంజీవి, ప్రభాకరరావు, రఘురామనాయుడు, సాయిరాం, మోహన్ రావు, సింహాచలం, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

స్కీమ్ కార్మికులుకు వేతనాలు పెంచాలి : ఏఐటీయూసీ నేత కోన లక్ష్మణ డిమాండ్

విశాలాంధ్ర - అనకాపల్లి : స్కీమ్ కార్మికుల వేతనాలు తక్షణమే పెంచాలని ఏపీ స్కీమ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనకాపల్లి జిల్లా కన్వీనర్ కోన లక్ష్మణ డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ జాతీయ, రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఆర్ డి వో కార్యాలయంలో ఏవో సుధాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో స్కీమ్ కార్మికులు అతి కీలకంగా పనిచేస్తున్నార న్నారు. అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాల పెంపుదలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మే నిర్ణయం తీసుకోవాలన్నారు. అనేక సంవత్సరాలుగా స్కీమ్ కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందిందన్నారు. 40 ఏళ్లుగా పనిచేస్తున్న వీరిని గుర్తించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయన్నారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ పథకంలో పని చేస్తున్న లక్షలాది మందికి నెలకు రూ.పది వేల వేతనం కూడా అందే పరిస్థితి కూడ లేదన్నారు. స్కీం కార్మికుల పట్ల లబ్ధిపొందుతున్న ప్రభుత్వాలురాజకీయ అవసరాలకు ఉపయోగిస్తు న్నారని వారు విమర్శించారు. తక్షణమే వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించా లని డిమాండ్ చేశారు. పెన్షన్, గ్రాట్యుటీ, పీఎఫ్, ఈఎస్ఐ, హెల్త్ కార్డు సౌకర్యాలు కల్పించాలని కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోగా గౌరవ వేతనాలు చెల్లించాలన్నారు, సంక్షేమ పథకాలు అంగన్వాడి, టీచర్లకు మినీ హెల్పర్స్‌కు అందరికి వర్తింపచేయాలి. అలాగే వీధిల్లో చనిపోయిన అంగన్ వాడి వారి 5లక్షల రూపాయలు యివ్వాలి, 20వేలు మట్టి ఖర్చు లకు యిచ్చి ఇంట్లో ఒక్కరికి ఉద్యోగం యివ్వాలి స్కిం వర్కర్స్‌ను అర్ధంతరంగా తొలగించే విధానాన్ని అరికట్టాలని. మధ్యాహ్నంబోజన పదకంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించాలని, స్కూల్‌లో విద్యార్థులకు తగ్గ ఆయాలను నియమించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సంఘం నాయకులువాయిబోయినశేఖర్, కాండ్రేగుల మహా లక్ష్మి నాయుడు పాల్గొన్నారు.

మా భూములకు వారసత్వ హక్కులు కల్పించండి..1/70 యాక్టును రద్దు చేయండి

విశాలాంధ్ర - నాతవరం : అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చమ్మచింత గ్రామం లో గల భూములకు వారసత్వ హక్కులు కల్పించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన గ్రామ రెవెన్యూ సదస్సును చమ్మచింత గ్రామంలో నిర్వహించారు. మా భూములకు రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాలు జరగనప్పుడు గ్రామంలో రెవెన్యూ సదస్సు ఎందుకు ఏర్పాటు చేశారో అధికారులులే ఆలోచించుకోవాలని గ్రామ నాయకులు అన్నారు. కొంతమంది గ్రామ నాయకులు మాట్లాడుతూ 2018 సంవత్సరం వరకు మా గ్రామంలో ఉన్న భూములకు పట్టాదారు పాస్ పుస్తకాల మంజూరు చేశారని, అయితే ప్రస్తుతం ఆ పట్టాదారు పాస్ పుస్తకాలు వారసత్వంగా ఉన్న కొడుకులకు గాని, కుమార్తెలకు గాని ఇవ్వడానికి హక్కులు లేవంటూ, మీ గ్రామంలో 1/70 యాక్ట్ ఉన్నదని అధికారులు అంటున్నారని గోడు వెల్లబుచ్చుకున్నారు. మా భూములకు ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలతో బ్యాంకులకు వెళ్లి లోన్లు తీసుకుందామన్న మీ భూములకు రిజిస్ట్రేషన్ లేదని అంటున్నారని, అలాగే ఇంటిలో శుభకార్యాలకు క్రయవిక్రయం చేద్దామన్న, కట్న కానుకలుగా యుద్ధమన్న ఎందుకు పనికిరాని భూములు అంటూ అంటున్నారని రైతులు వాపోతున్నారు. మైదాన ప్రాంతంగా ఉన్న మా గ్రామాన్ని 1/70 యాక్ట్ కింద ఏ విధంగా పొందుపరిస్తారని అధికారులను రైతులు నిలదీశారు. మాకు ప్రభుత్వం నుంచి వచ్చే కొన్ని సబ్సిడీలు రావడంలేదని, మేము ఏ విధంగా బ్రతకాలని అన్నారు. మా గ్రామానికి 1/70 యాక్ట్ ఉందని అధికారులు అంటున్నారు తప్ప ఆ జీవో కాపీలను మాకు చూపించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు స్పందించి ప్రభుత్వం దృష్టికి మా గ్రామాన్ని తీసుకువెళ్లి, అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటులో బిల్లు పాస్ చేయాలని గ్రామ నాయకుడు అప్పన విజయ్ భాస్కర్ అన్నారు. సదరు విషయాలు పై రెవెన్యూ సదస్సుకు వచ్చిన రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ ను ప్రశ్నించగా ఈ గ్రామంలో 1/70 అమల్లో ఉందని, పై అధికారులు సూచనల మేరకే గ్రామంలో రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలగాడ కొండబాబు, నాయకులు అప్పన్న విజయభాస్కర్, కాసపు నూకరాజు, శివలంక సత్యనారాయణ, పోకనాట నానాజీ రైతులు పాల్గొన్నారు.

రైతులకు నువ్వులు విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - నాతవరం : బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం వారిచే మంగళవారం నాడు మాధవ నగరం గ్రామంలో 50 మంది రైతులకు నువ్వులు విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం భూసార శాస్త్రవేత్త బి .శ్రీహరి రావు మాట్లాడుతూ రైతులు నువ్వులు పంట వేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చని, నువ్వుల పంట యొక్క ఉత్పత్తి, దిగుబడి గురించి రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ శివ, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ డి. సత్యనారాయణ, గ్రామ నాయకులు గంటా శ్రీనివాస్, తానారి శ్రీను పాల్గొన్నారు.

పాయకరావుపేటలో ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాయకరావుపేట : పట్టణంలోని దుర్గా నగర్ కాలనీలో సమతా వెల్ఫేర్ సొసైటీలో హైమ నేత్రాలయం సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 94 మందికి అన్ని రకముల కంటి పరీక్షలు చేయగా వీరిలో 28 మందికి కంటి ఆపరేషన్ అవసరం ఉందని వైద్యులు గుర్తించారు. వీరికి ఉచితంగా ఆపరేషన్ చేసి, ఉచితంగా మందులు ఇవ్వనున్నట్లు వైద్యులు పి. శివరాజ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ కె. మోహన్, ప్రాజెక్ట్ మేనేజర్ వి. చక్రధర్, బి. అనిల్ కుమార్, ఏసు బాబు, పల్లా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శన

విశాలాంధ్ర - బుచ్చియ్యపేట : మండలంలో తురకలపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల విద్యాశాఖ అధికారి -2, శ్రీ బుద్ధ కాశీని నోబుల్ టీచర్ అసోసియేషన్ నూతన సంవత్సర సందర్భంగా సత్కరించింది. ఎస్ఎస్సి యాక్షన్ ప్లాన్ విజిట్ సందర్భంగా తురకలపూడి హై స్కూల్ ను సందర్శించారు. కార్యక్రమం లో పాఠశాల అధ్యాపక సిబ్బంది, ఇన్ చార్జి ప్రధానోపాధ్యాయులు సి హెచ్ వై రాజేంద్రప్రసాద్, నోబుల్ టీచర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టీవీ రమణ పాల్గొన్నారు.

సబ్బవరంలో రెవిన్యూ సదస్సు

విశాలాంధ్ర - సబ్బవరం : మండలంలోని సబ్బవరం రెవెన్యూ గ్రామంలో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపై 3 అర్జీలు అందినట్లు స్థానిక ఆర్ఐ వీరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యలపై వచ్చిన అర్జీలను దర్యాప్తు చేసి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దెడ్డం ప్రసాద్ రావు, ఎంపీటీసీ బైలపూడి దేముడు బాబు, ఎర్రంశెట్టి రాము, వెలుగు సర్వేయర్ రాంబాబు, వీఆర్వోలు వినోద్, అనంత్, నూకరత్నం, సౌజన్య, విలేజ్ సర్వేర్లు లోకేష్, రామర్జున్, హేమంత్, ఇంద్ర, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

సారొచ్చారు మొదలుపెట్టారు

విశాలాంధ్ర - నాతవరం : అందరికీ నానుడిగా ఉన్న సామెత ఒకటి మనకు తెలియకనే తెలుసు. అదే రెడ్డి వచ్చాడు మొదలెట్టాడు. అలా ఉంది నాతవరం మండలం కురువాడ గ్రామస్తులు కష్టాలు. మంగళవారం కురువాడ గ్రామంలో రెవెన్యూ సదస్సును నాతవరం డిప్యూటీ తాసిల్దార్ వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కో ఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్ మాట్లాడుతూ ఇప్పటికే మా గ్రామంలో సుమారు తొమ్మిది సార్లు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారు. అప్పటినుండి మా గ్రామానికి ఉన్న ప్రధాన సమస్య సాగుదారుడు ఒకరైతే, హక్కుదారుడు మరొకరుగా ఉన్నారని, మా గ్రామం నందు సాగు చేస్తున్న రైతులకు వారి పేరున పట్టాలు ఇవ్వండి అని ఎన్నిసార్లు మొత్తుకున్నా అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని వాపోయారు. తరాలు మారుతున్న మా సమస్య మారలేదని అంటూ, కురువాడ ప్రజలుకు హక్కుదారు పాస్ పుస్తకాలు లేక కొన్ని పథకాలకు దూరమవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కురువాడ ప్రజలకు పట్టాలు ఇప్పించవలసిందిగా అధికారులకు విన్నవించారు. లేనిపక్షంలో గిరిజనులతో కలిసి పోరాటానికైనా సిద్ధమని తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రజలు ఎంత శాతం నివసిస్తున్నారని, వారు ఎంత భూమి సాగు చేస్తున్నారని సర్వే జరిపి పై అధికారులకు నివేదిక ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు షేక్ రజాక్, పీసా నాయకుడు ఎస్. వినాయక్, ఎం నర్సింగరావు పాల్గొన్నారు.

10వ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - గొలుగొండ : అల్లాడ ట్రస్ట్ ప్రారంభించి నప్పుడు నుండి పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రిని అందజేయడం జరుగుతుందని అల్లాడ ట్రస్ట్ చైర్మన్ సురేష్ అన్నారు. మంగళవారం గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట హై స్కూల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లాడ ట్రస్ట్ ఏర్పాటు చేసినప్పటి నుండి పేద విద్యార్థులకు సామాగ్రిని అందజేయడం జరుగు తుందని అన్నారు దీనిలో భాగంగానే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేయడం జరిగిందన్నారు వీటితో విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయని ఆయన తెలియజేశారు అనంతరం ఉమ్మడి విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ ఉపాధ్యక్షులు చక్రవర్తి మాట్లాడుతూ పేద విద్యార్థులకు అభ్యసన సామాగ్రి ఇవ్వడం అభినందనీయమని విద్యకు సంబంధించి మరిన్ని సేవలు అందించాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం పాత కృష్ణాదేవి పేట వైస్ ప్రెసిడెంట్ దుబ్బలపూడి సహదేవుడు ఈర్లే చిన్ని పాతాళ శివ అని శెట్టి గోపి గుడివాడ శివాజీ ఎర్ర ప్రసాదు బాలం అరుణ్ తదితరులు పాల్గొన్నారు

ప్రధాని మోడీ పర్యటనను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - సబ్బవరం : ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేయాలని, అధికారులు సమన్వయంతో పని చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, మండల ఇంచార్జి ప్రత్యేక అధికారి కె.మనోరమ అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్తు సమావేశ మందిరంలో మంగళవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని ఈనెల 8 న ఆంధ్ర యూనివర్సిటీ గ్రౌండ్స్ లో నిర్వహించిన బహిరంగ సభకు మండలం నుండి జనాలను తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా 150 బస్సులను కేటాయించినట్లు తెలిపారు. ఒక్కొక్క బస్సుకు ముగ్గురు ప్రతినిధులు ఉంటారని, జనాలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు జనాలను తరలించేందుకు ప్రభుత్వ అధికారులు అందరూ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి, ప్రధాని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, తాసిల్దారు బి.చిన్నకృష్ణ, ఈఓఆర్ డి.చైతన్య, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ సంహరించుకోవాలని మోడీ ప్రకటించాలి

విశాలాంధ్ర - చీడికాడ : నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్ రద్దు చేయాలని, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని సొంతగనుల కేటాయించాలని సిపిఎం మండల కార్యదర్శి రొంగలి దేముడునాయుడు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని మంచాల గదబురులో మండల కమిటీ నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈసందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజలు వ్యతిరేకిస్తున్న బల్క్ డ్రగ్ పార్క్ ను శంకుస్థాపన చేయడం సరికాదన్నారు ఇప్పటికే తీరప్రాంతంలో కాలుష్య కారణంగా పరిశ్రమలతో మత్స్యకారులు ప్రజల బతుకులు చిన్నాభిన్నమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజల జీవితాల్ని విధ్వంసం చేసే బల్క్ డ్రగ్ పార్క్ శంకుస్థాపనను విరమించుకోకపోతే భవిష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామన్నారు స్టీల్ ప్లాంట్ కు సొంతగనులు కేటాయించి సెయిల్ లో విలీనం చేసి పరిరక్షించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వం ప్రైవేటీకరించాలన్న ఆలోచనతో ముందుకు వెళితే ప్రజా పోరాటాలతో స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని అన్నారు. పూడిమడకలో ఏర్పాటు చేయనున్న ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ హబ్ లో స్థానికులకు నిర్వాసిత కుటుంబాలకు విద్యార్హతలను బట్టి యువతకు 75% ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే.కన్నబాబు, బి.నాగరాజు అప్పారావు గంగరాజు సన్నిబాబు సీతమ్మ గున్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుండుపాలలో పశువైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - గొలుగొండ : పశు సంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ ల సహకారంతో రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో గుండుపాల లో నిర్వహించిన ఉచిత గర్భకోశ చికిత్స శిబిరం మరియు పాడిరైతుల అవగాహనా సదస్సుకి విశేష స్పందన లభించిందని నర్సీపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ అధికారి డాక్టర్ డి రాంబాబు అన్నారు. ఈ సందర్భంగా టిడిపి ప్రతినిధి చిన్నా రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన అప్పటినుండి ఇటువంటి ప్రజా సేవ కార్యక్రమాల సంఖ్య పెరిగిందనీ వీటిని రైతు సోదరులు సద్వినియోగ పరచుకోవాలని కోరారు అనంతరం నర్సీపట్నం ప్రాంతీయ పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా. రాంబాబు మాట్లాడుతూ పశువులను మేపేవారు సహనంతో ఉండాలనీ కట్టట్లేదనీ,పాలు పెరగట్లేదని అమ్మేయకుండా క్రమం తప్పకుండా పశువైద్యుల సలహా ప్రకారం మందులు వాడాలనీ సూచించారు. అంతేకాకుండా పశుగ్రాసం పెంచుకునేవారు ఉపాధి హామీ పథకం కింద పెంచుకుంటే పెంపకం ఖర్చులు ప్రభుత్వం రైతు ఖాతాలో జమ వేస్తుందని దానికోసం జాబ్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్ బుక్ కాపీ, గ్రామసభ తీర్మానంతో జతచేసి తమకు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రంలో పశువైద్య సహాయకులు సంప్రదించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో 37 పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స ,130 గొర్రెలు, మేకలకు పాముల మందులు, 200 కోళ్లకు బలానికి మందులు మరియు పాముల మందులు ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమానికి గుండుపాల చెట్టుపల్లి పశు వైద్యాధికారి డా.పుష్ప, పాములవాక పశువైద్యరాలు డా.హరిప్రియ మరియు కేడీపేట పశు వైద్యురాలు డా.శిరీష మరియు గొలుగొండ మండల పశుసంహాయక సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ సద్గురు దేవానంద సరస్వతి 25వ ఆరాధన మహెూత్సవాల్లో ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - దేవరాపల్లి : దేవరాపల్లి మండలం కొత్తపెంట గ్రామంలో జనవరి 7 వ తేదీ గురువారం శ్రీ శ్రీ శ్రీ సద్గురు దేవనంద సరస్వతి మహరాజ్ 25 వ ఆరాధన మహెూత్సవాలు గ్రామ సర్పంచ్ రొంగలి వెంకట్రావు(నీలిమ),దేవానంద ఆధ్యాత్మిక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమునకు మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని దేవానంద్ మహా రాజ్ వారి ఆశీస్సులు తీసుకుని ఆరాధన మహెూత్సవాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం నుంచి మొదలయ్యింది.ఆరాధన మహెూత్సవాలకు దేశం నలుమూలల నుండి భక్తులు తండోపతండాలుగా దండాలు వచ్చారు. ఈ రుషికేశ్ నుండి వచ్చిన గురువులతో భక్తి ప్రవచనములు ఇచ్చారు. భారీ అన్నసమారాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు,రాష్ట్ర కొప్పుల వెలమ డెవలప్మెంట్ చైర్మన్ పి వి జి కుమార్,, తెలుగు దేశం పార్టీ దేవరాపల్లి మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్య నారాయణ, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కర్ రావు,చిరికి గోవింద రావు, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేషనల్ మార్షల్ ఆర్ట్స్‌లో ఎన్టీపీసీ విద్యార్థుల సత్తా

విశాలాంధ్ర - పరవాడ : ఈ నెల 4,5,6వ తేదీల్లో ఢిల్లీ, ఉత్తరాఖండ్, హరిద్వార్, ప్రేమ్‌నగర్ ఆశ్రమంలో నిర్వహించిన 30వ జాతీయ స్థాయి తాంగ్-ట సబ్ జూనియర్, సీనియర్ ఛాంపియన్షిప్-2024 కరాటే పోటీల్లో ఎన్టీపీసీ విద్యార్థులు సత్తా చాటారు. రాష్ట్రం తరపున పాల్గొన్న ఈ14 మంది విద్యార్థులు పలు పథకాలు సొంతం చేసుకున్నారు. ఇందులో ఎన్టీపీసీ నుంచి సమీక్షా సాహు, కెకెఎస్ సాత్విక్, డి.ధనహర్షిణి, ఐ.చేతనసాయి అచ్యుతాపురం నుంచి కదిలిండి అక్షిత్‌వర్మ సబ్-జూనియర్ విభాగంలో కాంస్య పథకాలు సాధించగా, రేఖవానిపాలెం నుంచి మొల్లి తులసీరావు, అచ్యుతాపురం నుంచి ఎం.పవన్‌కుమార్ సింగ్, స్రవంతి సీనియర్ విభాగంలో కాంస్య పథకాలు సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థులను రాష్ట్ర తంగ్-ట మార్షల్ ఆర్ట్స్ కార్యదర్శి మొల్లి తులసీరావు, టెక్నికల్ డైరెక్టర్ గొర్లి పుష్పారావు, షెల్టన్ జైన్స్‌ల అభినందించారు. రాగిణి, సాయినారాయణ, మృదుల్ కార్స్, అస్విన్ అనీష్, స్రవంతి సాహు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర - పరవాడ : దివ్యాంగ విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న భవిత కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సమగ్ర శిక్ష ఏపీసి ఆర్. జయప్రకాష్ పిలుపు నిచ్చారు. పరవాడ భవిత కేంద్రాన్ని మంగళ వారం ఆయన సందర్శించారు. చిన్నారులకు అందిస్తున్న ఫిజియోథెరపీ విధానాలను పరిశీలించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి అక్కడ అందిస్తున్న సేవలపై తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా అన్ని రకాల సేవలు, సదుపాయాలు కల్పించడంతో పాటు అలవెన్సెస్, ఉపకరణాలు ఉచితంగా అందిస్తుందన్నారు. అవసరమైన స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ కల్పిస్తూ శారీరక, మానసిక అభ్యున్నత వికాసానికి ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. భవిత కేంద్రాల్లో ప్రత్యేక ఉపాధ్యాయుల శిక్షణ ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి.శకుంతల, ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, ఫిజియోథెరపిస్ట్ కిరణ్, వెంకటలక్ష్మి, భవిత ఉపాధ్యాయురాలు టి.కుమారి, దివ్యాంగుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

విశాలంధ్ర - అచ్యుతాపురం : ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం వెంకటాపురం జనసేన పార్టీ కార్యాలయంలో కూటమి నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రధాని మోదీ రోడ్ షో, బహిరంగ సభకు ఎలమంచిలి నియోజకవర్గం నుంచి భారీగా జనాన్ని తరలించేలా కూటమి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నరేంద్ర మోదీ ప్రోగ్రాం సంబంధించిన ఇన్చార్జి ఎమ్మెల్యే కొత్తపేట బండారి సత్యానంద, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, టీడీపి ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్పర్సన రమా కుమారి, మాజీ చైర్ పర్సన్ లాలం భవానిభాస్కర్, అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ఉక్కు'పై ప్రధాని స్పష్టమైన ప్రకటన చేయాలి : సీపీఎం డిమాండ్

విశాలాంధ్ర - పరవాడ : ఈ నెల 8న విశాఖకు వస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకాన్ని విరమించు కుంటున్నట్లు స్పష్టమైన ప్రకటన చేయాలని సీపీఎం నాయకులు వివిరమణ డిమాండ్ చేసారు. మంగళవారం పరవాడ సినిమాహాల్ కూడలిలో సీపీఎం ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ పర్యటన సందర్భంగా ప్రధాని మోడీతో పాటు కూటమి నేతలు స్టీల్ ప్లాంట్‌పై స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. చేయని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. అలాగే నక్కపల్లిలో బల్క్ డ్రగ్స్ పరిశ్రమల వలన తీవ్రమైన కాలుష్యం పెరుగుతుందని ఈ పరిశ్రమలు ఏర్పాటు చేసే చర్యలు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. ఆర్సి మెటల్ స్టీల్ ప్లాంట్ ప్రతిపాదన కూడా ఉపసంహరించుకుని విశాఖ ఉక్కు పరిశ్రమను కాపాడాలన్నారు. ఉక్కుపరిశ్రమ కోసం సొంత గనులు కేటాయించాలన్నారు. దేవరపల్లిలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు కారణంగా గిరిజన జీవితాలు అతలాకుతలం అయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అచ్యుతాపురం గ్రీన్ ఎనర్జీ ఎన్టీపీసీలో మత్స్యకారులకు, స్థానిక నిర్వాసితులకు 75 శాతం ఉపాధి కల్పించాలని వివి రమణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కొప్పాక దేముడు, జి.అప్పారావు, కె.నాయుడు, బి.లచ్చిబాబు, జి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి : ప్రత్తిపాటి పుల్లారావు

విశాలాంధ్ర - సబ్బవరం : ఈనెల 8న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం పర్యటనను విజయవంతం చేయడానికి కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని, ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.మండలంలోని ఇరువాడ దరి ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కూటమి నేతల సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత ప్రధానమంత్రి విశాఖకు మొట్టమొదటిసారిగా విచ్చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్ర ప్రభుత్వానికి సుమారు 90 వేల కోట్లతో జిల్లాలో ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టు, బల్క్ డ్రగ్ ప్రాజెక్టుకు ప్రధాని వర్చువల్ గా శంకుస్థాపన చేస్తారని, దీని వలన వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కు 2 లక్షల కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని,ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని, దీనికోసం విచ్చేస్తున్న ప్రధానమంత్రికి ఘన స్వాగతం పలికి బహిరంగ సభను కూటమి నేతలు విజయవంతం చేయాలని కోరారు. అంతకుముందు ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ కూటమి నేతలు అందరూ ప్రధాని పర్యటనకు విజయవంతం చేసేందుకు నియోజకవర్గ%శీ% నుండి సుమారు 35 వేల మంది కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెందుర్తి నియోజకవర్గం నుండి పాల్గొన్నట్లు తెలిపారు. సబ్బవరం మండలానికి 150 బస్సులు ఏర్పాటు చేసి 7500 మందిని ప్రధాని సభకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. అలాగే జీవీఎంసీ వార్డు పరిధిలోని కూటమి నేతలు రోడ్ షో లో పాల్గొని విజయవంతం చేస్తారని అన్నారు. ఎపి కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల సారాద్యంలో రాష్ట్ర అభివృద్ధి కి శ్రీకారం చుట్టిన సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నం విచ్చేస్తున్నారని, దీనికి కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి పలు పరిశ్రమలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందిస్తుందని దీనికై కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ప్రధాని బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. మనోరమ, తాసిల్దార్ బి. చిన్నికృష్ణ ,ఎంపీడీవో పి. పద్మజ, ఎమ్మెల్యే సోదరుడు పంచకర్ల వెంకటేశ్వరరావు, కూటమి నేతలు సాలాపు వెంకటేశ్వరరావు,ఇందల వెంకటరమణ, గండి దేముడు,బర్నికాన బాబురావు, కోటాన అప్పారావు,పి. బి. వి. ఎస్. ఎన్ రాజు,గొర్లి రామునాయుడు,మొల్లి ముత్యాలు, దొడ్డి సూర్య ప్రకాష్,గవర అప్పారావు,దాసరి వెంకట రమణ బర్ల రమణ ,ఆకుల గణేష్, పడాల వెంకట రమణ,బంతి కోళ్ల పద్మ, పల్లా తాతారావు ,కోరాడ శ్రీనివాస్ రావు, దాడి కన్నమనాయుడు, గొర్లి కుమార్, పలు శాఖల అధికారులు , సర్పంచులు, ఎంపీటీసీలు, కూటమి నేతలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.